హుస్నాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా మార్చాలి

స్వచ్ఛత హీ సేవలో భాగంగా హుస్నాబాద్‌లో విద్యార్థుల మానవహారం

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 19: విద్యార్థులు ప్రతి వారం రెండుగంటలపాటు శ్రమదానం నిర్వహించి హుస్నాబాద్‌ను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. స్వచ్ఛత హీసేవలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో వి ద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎస్‌హెచ్‌ఎస్ ఆకారంలో మానవహారాన్ని నిర్మించారు. కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, హెచ్‌ఎంలు వాసుదేవరెడ్డి, వెంకటయ్య, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, నవీన్ తదితరులు ఉన్నారు.

మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతాం

- పోలీస్ కమిషనర్ అనురాధ
- పోలీస్ కన్వెన్షన్ సెంటర్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సందర్శన

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 :భవిష్యత్తులో పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. గురువారం పొన్నాల శివారులోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కన్వెన్షన్ సెంటర్ పరిసర ప్రాంతాలను ఎప్పుడూ ఆహ్లాదకరంగా, పచ్చదనం, పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. వెల్ఫేర్ కార్యాలయంలో ఉన్న రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. జిల్లాలో సబ్సిడరీ క్యాంటీన్ ద్వారా నిత్యావసర సరుకులు మార్కెట్ కంటే చాలా తక్కువ ధరలో అందిస్తామని తెలిపారు. కన్వెన్షన్ హాల్‌లో పోలీస్ పిల్లలకు సంబంధించిన ఫంక్షన్లకు మెయింటెనెన్స్ ఛార్జి తీసుకొంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాశ్ చంద్రబోస్, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న సీపీ అనురాధ

రేపు బీఆర్ఎస్ సమావేశం

హుస్నాబాద్, సెప్టెంబర్ 19: హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభంగా గార్డెన్స్‌లో ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 19 : పట్టణంలో గురువారం మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. పస్పూనే మిల్లత్ మిలాద్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో శాంతి ర్యాలీని పాత బస్టాండ్ నుంచి ఇక్బాల్ మినార్ వరకు నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు, పెద్దలు ఎక్బాల్, ఆశ్రఫి, కరీం పటేల్ మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త కారణజన్ముడని ఆయన చూపిన మార్గం అనుసరణీయమన్నారు. సిద్దిపేట ఏసీపీ మధు, సీఐలు లక్ష్మీబాబు, ఉపేందర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మిలాద్ ఉన్ నబీ వేడుకలను శాంతియుతంగా నిర్వహించారని ప్రత్యేకంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 19 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్‌జీ క్రీడా పోటీలను డీఈవో పాఠశాల హెచ్ఎం సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. కుకునూరుపల్లికి చెందిన పీఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ క్రీడల ప్రోత్సహానికి చేసిన కృషిని డీఈవో కొనియాడారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్, కొండపాక ఎంఎన్‌వో విఠల్, వీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వివిధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి పరామర్శ

సిద్దిపేట, సెప్టెంబర్ 19 : సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తోటి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, సంఘ నాయకుల సహకారంతో రూ.75 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, పెటా టీఎస్ అధ్యక్షుడు తోట సతీశ్, ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ, టీపీయూఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాబు, ప్రవీణ్, ఉప్పలయ్య , కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తిప్పారం పాఠశాలను సందర్శన

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 19 : మండల పరిధిలోని తిప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవోను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజ్‌బహదూర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

టీపీ పీఆర్‌పీఏ చేర్యాల డివిజన్ కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న పీఆర్‌పీఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం

చేర్యాల, సెప్టెంబర్ 19 : టీపీ పీఆర్‌పీఏ చేర్యాల డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం జిల్లా కన్వీనర్ బేజాడి బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కుటుంబ పెన్షనర్లకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని కోరారు. అధ్యక్షుడిగా అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి, కోశాధికారిగా యాదయ్య, ఉపాధ్యక్షులుగా పాండురంగం, అంజనీదేవి, మహేంద్రం, కార్యదర్శులుగా రామ్మూర్తి, సుదర్శనం, రాంబ్రహ్మం, కమిటీ సభ్యులుగా అశోక్, కొడిపల్లి పుష్పలత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఇందూర్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19 : పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌పై అంతర్గత పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీపీ రాజు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌పై అవగాహన కల్పించారు. ఈ పోటీలో 42 జట్లు పాల్గొని.. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్దేశించిన పలు అంశాల సమస్యలకు పరిష్కారాలను సూచిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బెనర్జీ, సమన్వయకర్త పరుశరాములు, పీఆర్ఓ బొడ్డు రఘు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 19: రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాల స్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య మిత్రుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి రవికుమార్, యూనియన్ అధ్యక్షుడు స్వామి, ఆరోగ్య శ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ఆనంద్

తొగుట, సెప్టెంబర్ 19 : ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌చార్జి జిల్లా వైద్యాధికారి ఎంహెజ్ఎం ఆనంద్ అన్నారు. గురువారం తొగుటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాధాకిషన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై ప్రత్యేక సమావేశం

మిరుదొడ్డి :సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గంగుల గణేశ్‌రెడ్డి

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో మండల కార్యాలయాల్లో ఓటరు జాబితా ముసాయిదాపై అఖిల పక్ష నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలు, వార్డుల వారీగా రూపొందించిన ఓటరు జాబితాను అఖిల పక్ష నాయకులకు అందజేశారు.జీబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోగా ఆయా పంచాయతీ కార్యదర్శులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని మండల అధికారులు సూచించారు. సమావేశాల్లో ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 19

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

సూర్యనారాయణ శర్మ (ఫైల్)

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 19 : మద్దూ మండలంలోని నర్సాయపల్లికి చెందిన సూర్యనారాయణశర్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గ్రేడ్-1 హిందీ పండిట్‌గా సూర్యనారాయణశర్మ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఎన్నో ఆధ్యాత్మిక, సాహిత్య రంగాల్లో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని పలువురు కొనియాడారు. సూర్యనారాయణశర్మ మృతిపై పలువురు సంతాపం తెలిపారు. గ్రామంలో జరిగిన అంత్యక్రియలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో జీవనం సాగించాలి

చేర్యాల, సెప్టెంబర్ 19 : పాత నేరస్తులతో పాటు రౌడీ షీటర్లు సమాజంలో సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని చేర్యాల సీఐ శ్రీను హెచ్చరించారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు సీఐ గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై నీరేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

టీబీ, క్షయలపై అవగాహన కల్పించాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 19 : టీబీ, క్షయలపై ప్రజలకు అవగాహన కల్పించాలని టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని రేబర్తి హెల్త్ సబ్‌సెంటర్‌ను ఆయన సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నేటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

హుస్నాబాద్, సెప్టెంబర్ 19: మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నామని ఎంఈవో దేశిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 అండర్-14 విద్యార్థులకు, 21న అండర్-17 విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆ తర్వాత అన్ని విభాగాల విద్యార్థులకు అథ్లెటిక్స్ నిర్వహిస్తామన్నారు.

రేపటి నుంచి..

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 19: మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలతో పాటు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఉదయ్‌భాస్కర్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ మండల సెక్రటరీ ఇంతియాజ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అండర్-14, అండర్-17 విభాగంలో బాలికలకు, 21న బాలురకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించి, ఎంపిక చేసిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9989132656, 9000997100 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

24నుంచి..

గజ్వేల్, సెప్టెంబర్ 19 : మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను ఈ నెల 24నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సునీత ఒక ప్రకటనలో తెలిపారు. 24న బాలికలకు 25న బాలురకు క్రీడలు నిర్వహిస్తామన్నారు.

చక్కెర లారీ బోల్తా

దుబ్బాక, సెప్టెంబర్19 : మండల పరిధిలోని హబ్షీపూర్ వద్ద చక్కెర లోడుతో వెళ్తున్న లారీ గురువారం అదుపు తప్పి బోల్తా పడింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఉజ్జాయిని నుంచి వరంగల్‌కు లారీలో చక్కెరను తరలిస్తున్నారు. ఈ క్రమంలో హబ్షీపూర్ వద్ద గురువారం ఉదయం లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. లారీ క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎస్సై గంగరాజు తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 19 : మండలంలోని అందె గ్రామంలోని శివాలయంలో లింగంపై కల్లాపి చల్లిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం ఆలయాన్ని సందర్శించిన భక్తులు ఈ ఘటనను చూసి భయాందోళనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకోవాలన్నారు.

సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

అక్కన్నపేట, సెప్టెంబర్ 19 : మండల పరిధిలో 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా ట్రాన్స్‌కో ఈఈ చంద్రమోహన్ స్థానిక తహసీల్దార్ అనంతరెడ్డితో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని అంతకపేట, రేగొండ గ్రామాల్లో సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం స్థలాలు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రేగొండ, మల్లంపల్లి 32 కేవీ సబ్‌స్టేషన్ పనులు మొదలయ్యాయి. కాంగ్రెస్ సర్కారులో 32 కేవీ పంతుల్‌తండా సబ్‌స్టేషన్ పనులకు అనుమతులు రాగా త్వరలోనే ప్రారంభం కానున్నాయి. తాజాగా మండలంలో 132/11 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 19: కుకునూరుపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను అగౌరవపరిచేలాప్రహరీకి ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై గురువారం కుకునూరుపల్లికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థి ఉమర్ ఖాన్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు బుద్దులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే జాతీయ జెండాను అగౌరవపరిచారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వేప చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 19: వేప చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కొండపాకలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మంచాల నర్సింహులు(50) బుధవారం రాత్రి వినాయక నిమజ్జనంలో భాగంగా డ్యాన్స్ చేస్తున్న క్రమంలో వేపకొమ్మల కోసం చెట్టు ఎక్కి కొమ్మలు కోస్తున్న క్రమంలో ప్రమాదశాత్తు కింద పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కుకునూరుపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మృతుడి కుమారుడు యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

బెజ్జంకి, సెప్టెంబర్ 19: పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రాజకీయ నాయకులతో ఎంపీడీవో ప్రవీణ్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు మహిపాల్‌రెడ్డి, రూపేశ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలో ప్రజాభవన్‌కు తరలిన రైతుల అరెస్టు

సిద్దిపేట రూరల్ పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నాయకుడు రెడ్డి యాదగిరి

సిద్దిపేట, సెప్టెంబర్ 19 : షరతులు లేకుండా రైతు రూణమాఫీ చేయాలని కోరుతూ రైతులు చేపట్టిన చలో ప్రజా భవన్ కోసం హైదరాబాద్ తరలివెళ్లిన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామానికి చెందిన రైతులను గురువారం పంజా గుట్ట పోలీసులు అరెస్టు చేశారు. గ్రామానికి చెందిన రైతులు కొండల్, యాదవరెడ్డి, ముత్యంరెడ్డిని పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. ముందస్తుగా సిద్దిపేట బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరిని ఆదుపులోకి తీసుకోని సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చింతమడక గ్రామానికి చెందిన పిట్ల కిషన్, నరేశ్‌రెడ్డి, కనకరాజును సిద్దిపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.

ఎస్‌జీఎఫ్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభించి వాలీబాల్ ఆడుతున్న చైర్ పర్సన్ మంజుల

సిద్దిపేట, సెప్టెంబర్ 19 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ప్రారంభించారు. పోటీల్లో 26 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో యాదవరెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

తీగుల్ ఉన్నత పాఠశాలలో..

జగదేవపూర్ సెప్టెంబర్19 : మండల పరిధిలోని తీగుల్ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను గురువారం ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి, టీపీటీఎఫ్ అధ్యక్షుడు సత్తయ్య, యూటీఎఫ్ అధ్యక్షుడు రాజనర్సయ్య, పీఈటీలు ఎల్లేశ్వరరావు, రాజిరెడ్డి, నరేశ్, చారి కవిత, నాయకుల దయానందరెడ్డి, బిక్షపతి, రాజేశ్, బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంగా సమస్యలు పరిష్కరించుకుంటాం

మాట్లాడుతున్న గుర్రప్పగారి రాజులు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 19 : సంఘటితంగా సమస్యలను పరిష్కరించుకుంటామని రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గుర్రప్పగారి రాజులు అన్నారు. రాజులు రిటైర్డ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యాక్షుడిగా నియామకమైన సందర్భంగా గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అభినందన సమావేశం నిర్వహించారు. అనంతరం రాజులు, నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్రాంత పోలీస్ అధికారుల యూనియన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించిందన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు వీరారెడ్డి, నసిరొద్దీన్, ఆంజనేయులు, గౌస్‌పాషా, రామరావు, విశ్వనాథం, వెంకట్‌రెడ్డి, చంద్రయ్య, ఇంద్రాసేనారెడ్డి, పద్మయ్య, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

పల్లెల్లో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

రూ.1.21 లక్షలు ధర పలికిన చాట్లపల్లి వినాయకుడి లడ్డు

చాట్లపల్లిలో వేలం పాటలో లడ్డును దక్కించుకున్న కదుర్ల ఆంజనేయులు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 19 : మండలంలోని చాట్లపల్లి, జగదేవ్‌పూర్, తీగుల్‌నర్సాపూర్ తదితర గ్రామాల్లో గణేశ్ నిమజ్జనోత్సవాలు శోభాయమానంగా జరిగాయి. చాటలపల్లిలో వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డును రూ.1.21లక్షలకు గ్రామానికి బచెందిన కదుర్ల ఆంజనేయులు సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు దేశాయిరెడ్డి, భిక్షపతి, నరేశ్, సంతోశ్‌రెడ్డి అయిలయ్య, నర్సింహులు, ఎల్లం, రాజు, లింగం ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

వర్గల్, సెప్టెంబర్ 19 : గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని గౌరారం ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం సింగాయిపల్లి క్రాస్ రోడ్డు వద్ద 55 ఏండ్ల వ్యక్తి నల్లటి ప్యాంట్, లేత పసుపు రంగు షర్ట్ కలిగి ఉన్న వ్యక్తి మృతదేహాన్ని గజ్వేల్ ఏరియా దవాఖానకు తరలించామన్నారు. మృతదేహాన్ని గుర్తిస్తే పోలీసులను సంప్రదించాలన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 19 : తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని 5వ వార్డులో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

సిద్దిపేట/ సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 19: పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వనిత అన్నారు. స్వచ్ఛత హీ సేవలో భాగంగా గురువారం నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్